# రానుంది మళ్లీ వైకాపా ప్రభుత్వమే

## -డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వమే ఏర్పడబోతోందని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలరావు జోస్యం చెప్పారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈనెల 7న వైకాపా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'జయహో బిసి వెనుకబడిన కులాలే వెన్నెముక' మహా సభ ఏర్పాట్లను ఆదివారం డిప్యూటీ సిఎం బూడి



విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో 'జయహో బిసి' మహాసభ ఏర్పాట్లను పరిశీలించి మంత్రులతో చర్చిస్తున్న డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు



ముత్యాలనాయుడు, తన సహచర మంత్రులతోకలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సందేశం కోసం రాష్ట్రంలోని బిసిలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. జయహో బిసి సభకు సంబంధించి 26 జిల్లాల్లోని ప్రతి బిసి సోదరుడికి ఆహ్వానం పంపినట్టు తెలిపారు. బిసిల సంక్షేమంపై ప్రతిప్రక్షనేతగా ఉన్నపుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరులో డిక్లరేషన్ ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుతం సిఎం వైఎస్ జగన మోహన్‌రెడ్డి పాలనలో సింహభాగం బిసిలకే దక్కుతోందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ బిసిలకు రాజకీయంగా ఇలాంటి స్థానాన్ని కల్పించలేదన్నారు. రాష్ట్రంలో బిసిలకు సిఎం జగన్ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. కాగా జయహో బిసి సభలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

## కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా రవికుమార్ ఏకగ్రీవం




**అమరావతి, డిసెంబర్4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల జరిగిన కెనరా బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్నికల్లో కె.రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈసంద ర్భంగా రవి కుమార్ మాట్లా డుతూ, బ్యాంకింగ్ రంగంలో రెండో అతిపెద్ద ట్రేడ్ యూనియన్ కు మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నిక కావటం గర్వంగా ఉంద న్నారు.. ఈ బాధ్యతలను ఆఫీసర్స్ అభివృద్ధి కోసం, కెనరా బ్యాంకు నంబర్‌వన్ స్థాయికి చేరుకునేలా కృషిచేస్తామన్నార. ఈసందర్భంగా సెంట్రల్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు ప్రకటించి వారికి అభినందనలుతెలిపారు.. లండన్‌లో జరిగిన ది బ్యాంకర్ ప్రపంచ బ్యాకింగ్ శిఖరాగ్ర సమావేశంలో భారతదేశం నుంచి బ్యాంక్ ఆఫ్ ది ఇయర్ 2022గా ఎండి అండ్ సిఇఒ ఎల్‌వి ప్రభాకర్ అవార్డు అందుకోవటం హర్షణీయమని పేర్కొన్నారు. కెనరా బ్యాంకు సాధిస్తున్న విజయాల్లో తమ ఆఫీసర్స్ పాత్ర కీలకం అని పేర్కొన్నారు.

## వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శిగా సమీఉల్లాహ్‌బేగ్ నియామకం



గుంటూరు అర్బన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శిగా గుంటూరు నగరానికి చెందిన సమీ ఉల్లాహ్‌బేగ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ అన్యాక్రాంత మవుతున్న వక్ఫ్ భూములను పరిరక్షించి నిరుపేద ముస్లీం సోదర సోదరీమణులకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు కృషిచేస్తానని స్పష్టంచేశారు. ప్రభుత్వం పేద ముస్లీంలకు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 11వ వార్డులోని మత పెద్దలు సమీఉల్లాహ్‌బేగ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లీం పెద్దలు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మత ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో రహమాన్ బేగ్, ఆఫ్సర్, హాజీ రహంతుల్లాహ్, ముజీబ్ బేగ్, సైఫతుల్లాహ్, రహమతుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు జనసేన నేతల సత్కారం



గుంటూరు అర్బన్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : అంగవైకల్యమున్నప్పటికీ సాధారణ పౌరులకు తీసిపోని విధంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని జనసేన పార్టీ నగర సంయుక్త కార్యదర్శి కొత్తకోట ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగుల్ని జనసైనికులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూజనసైనికులు సమాజం పట్ల తమవంతు బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం స్వయంకృషితో పైకొచ్చి లాలాపేటలో స్వంతంగా ప్రింటింగ్ యూనిట్ నడుపుతున్న దివ్యాంగుడు అందే సాంబశివరావును జనసేన నేతలు ఘనంగా సత్కరించారు. 32వ వార్డు జనసేన అధ్యక్షులు చందు శ్రీనివాసరావు ,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## 6న అంబేడ్కర్ మహాపరి నిర్వాణ సభ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 66వ మహాపరి నిర్వాణ సభను ఈనెల 6వ తేదిన నిర్వహిసున్నట్లు యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం 11గంటలకు వర్సిటీలోని డైక్‌మన్ ఆడిటోరియంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముఖ్యఅతిధిగా వైస్ చానలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ హాజరుకానున్నారని చెప్పారు. గౌరవాతిధులుగా రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కరుణ, యూనివరిటీ కళాశాలల ప్రినిపాల్స్, ఇతర అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# విజయవాడ వార్త



## రవాణా శాఖ ఉద్యోగుల సంఘ నూతన నియామకం

విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త: రవాణా శాఖ నాన్ టెక్నికల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘ ఎన్నికల్లో ఐ.రఘుబాబు, వి.ఉమామహేశ్వరి ప్యానల్ సభ్యులు విజయం సాధించారని ఎన్నికల అధ్యాఇకారి ఏపీ ఎన్జీవోస్ పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ తెలిపారు. స్థానిక బందరు రోడ్ లోని రవాణా శాఖ ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం రవాణా శాఖ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికలలో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి



ఏ.విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారిగా ఏపీ ఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్, ఎన్నికల పరిశీలకులుగా ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర సంఘ కార్యదర్శి ఏ.రంజిత్‌కుమార్ నాయుడు వ్యవహరించారు. ఎన్నికల అధికారి ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ రవాణా శాఖ నాన్ టెక్నికల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘానికి ఎన్నికలను నిర్వహించడం 13 పోస్టులకు గాను 13 ధరఖాస్తులు మాత్రమే రావడం జరిగిందని, ఏ పోస్టుకు పోటీ రాకపోవడంతో అన్ని సింగిల్ నామినేషన్లుగా ధృవీకరిస్తూ ఐ.రఘుబాబు, వి.ఉమామహేశ్వరి ప్యానెల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. కోశాధికారిగా ఎం.ఆనంద్‌కుమార్, సహాధ్యక్షులుగా డి.శ్రీనివాస్, కార్య నిర్వహణ కార్యదర్శిగా కె.జయప్రకాష్ఉపాధ్యక్షులుగా యూ.బీనాకుమారి, పి.అనూరాధ, వి.రాకేష్ మధుకర్‌బాబు, ఎంఆర్‌ఎం రాజు, సంయుక్త కార్యదర్శిలుగా సయ్యద్ కరీముల్లా, బి.అనూరాధ, ఏ.బాలరాజు, ఇ.రమాదేవి ఎన్నికయ్యారన్నారు. నూతన అధ్యక్షులు రఘుబాబు మాట్లాడుతూ ఉద్యోగులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటతికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని, క్లిష్టమైన సమస్యలను ఏపీ జెఏసీ దృష్టికి తీసుకెళ్ళి తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ రవాణా శాఖ ఉద్యోగుల రాష్ట్ర సంఘ చరిత్రలో ఒక మహిళను రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా నియమించడం చాలా ఆనందంగా ఉందని, ఇందుకు కృషి చేసిన వారందరికీ, సహకరించిన ఉద్యోగులకు రుణపడి ఉంటానన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షులు జె.రాజారావు, ఎం.చిట్టిబాబు, డి.మణికుమార్, నాలుగు జోన ంల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమోహన్, కిరణ్, యం.రాజుబాబు, కెవివి నాగమురళి, ఎం.శ్రీనివాసరావు, రాజీవ్, పి.లక్ష్మకర్‌రెడ్డి, కె.ఇనయతుల్లా, ఎల్‌వి ఆర్ కిషోర్, సిహెచ్ ఫ్రైడిరాజు, రాష్ట్ర సంఘ నాయకులు, జోనల్ నాయకులు, ఉద్యోగులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త : యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆదివారం హోటల్ శ్రీపాదలో జరిగిన రాష్ట్ర కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలో 26 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. యానాదులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు



ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. యానాదులకు ప్రత్యేక ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని, గిరిజనుల్లో బోయలను చేర్చాలనే చేర్చాలనే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ నూతన ఎన్నిక కమిటీకి రాష్ట్ర చైర్మన్‌గా మేకల శ్రీనివాస చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షులుగా కెసి పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి యందేటి వెంకట సుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి ఆవుల మడుగు కళావతి, గౌరవ సలహాదారు మాకాని లక్ష్మీనారాయణ, లీగల్ అడ్వయిజర్‌గా పి.మల్లిఖార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేవూరు సుబ్బారావు, శ్రీమంతుల రామయ్య తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు.

## రంగా ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతాం



తుళ్లూరు, డిసెంబర్4, ప్రభాతవార్తః వంగవీటి మోహనరంగా ఆశయ సాధనే లక్ష్యంగా కాపునాడు పనిచేస్తుందని తాడికొండ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు దాసరి రంగారావు అన్నారు. కాపునాడు సంఘం పటిష్టతలో భాగంగా ఆదివారం నియోజకవర్గ తొలి పర్యటన తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామం నుంచి ప్రారంభించారు. తొలుత వెంటశ్వేరస్వామి ఆలయంలో కాపునాడు సంఘం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటపాలెం గ్రామ కాపునాడు అధ్యక్షుడిగా చింతల తిరుపతి వీర వెంకయ్యను నియమిస్తున్నట్టు దాసరి రంగారావు ప్రకటించారు. గాదె నాగేశ్వరరావు, పాలకాయల సురేష్, సూరంసెట్టి శ్రీనివాసరావు, కడియాల సాయితేజ, అడుసుమల్లి శ్రీనివాసరావు, పాలకాయల శ్రీనివాసరావు, అమ్మిశెట్టి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## యర్రబాలెం జనసేన కార్యాలయం ప్రారంభం



తాడేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త : యర్రబాలెం జనసేన పార్టీ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. జనం కోసం జనసేన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిసెంబర్ 6వ తేది నుండి జనంలోనికి జనసేన కార్యక్రమం ఉంటుందన్నారు. యర్రబాలెంలో జనసేనతో కలసి పనిచేసే ఉద్దేశ్యంతో గ్రామానికి చెందిన కోలా కిరణ్, పరిశీనేటి వేగేష్, మండూరు శ్రీను, నల్లబోతుల నాగమ్మ, కోలా భాగ్యరాజు, తుళూరు బాల అంకమ్మరావు, తులసమ్మ తదితరులు పార్టీలోచేరారు. మంగళగిరి తాడేపల్లి నగర అధ్యక్షులు వెంకట మారుతీరావు, చవ్వాకుల కోటేష్‌బాబు, పర్వతం మధు, బడే కోమలి, వాసా శ్రీనివాసరావు, సామల నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, బత్తినేని అంజయ్య, వజీర్ భాషా ,సాయి నందన్, సాయి గోపి, జొన్నాదుల పవన్‌కుమార్, మేకల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పునీత ఫ్రాన్సిస్ శౌరీ దేవాలయం పండుగ



పెదనందిపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త : పునీత ఫ్రాన్సిస్ శౌరి దేవాలయం పండుగ పెదనందిపాడు మండలం కాట్రపాడు గ్రామంలో ఘనంగా నిర్వహిం చారు. వాక్యోప దేశకులు రెవ.ఫాదర్ బి.విజయరాజు పాస్టర్ సెంటర్ డైరెక్టర్ విజయవాడ మేత్రాసనం మాట్లాడుతూ పునీత ఫ్రాన్సిస్ శౌరి రాజు కీ.శ.1506 ఏప్రిల్ 7వ తేదిన స్పెయిన్ దేశంలో జన్మించిన శౌరి రాజు పిన్నివయస్సు నుండి దేవుని పట్ల భయభక్తులు కలిగి జీవిస్తూ యుక్తవయస్సులో ఎన్నో దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో సువార్త బీజాలు వెదజల్లారని అన్నారు. శౌరి రాజు పండుగ సందర్భంగా దేవుని పాటలతో ప్రార్ధనలతో దేవాలయంలో పండుగ జరుపుకున్నారు. స్థానిక విచారణ గురువులు రెవ.ఫాదర్ పూదోట తోమాస్, క్రైస్తవ సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## 'డిజిటల్ రూపీ వినియోగం ప్రారంభం అభినందనీయం'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ రూపీ వినియోగాన్ని ప్రారంభించి మరో నవశకానికి నాంది పలికిందని అవగాహన సంస్థసభ్యులు ప్రకటించారు. డిజిటల్ రూపీతో లావాదేవీల ఖర్చు తగ్గుతుందని, అధీకృత నెట్‌వర్క్‌ల పరిధిలో లావాదేవీలన్నీ ప్రభుత్వం ఇట్టే తెలుసుకోగలుగుతుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది. ప్రతిదీ చట్టానికి లోబడి సాగుతుందని, దేశంలోనికి డబ్బు ఎలా వస్తుంది, ఎలా పోతుందన్న దానిపై ప్రభుత్వానికి నియంత్రణ ఉంటుందని తెలియజేశరు. ప్రపంచంలో సామర్థ్యం తేవడానికి కేంద్ర బ్యాంక్ డిజటల్ కరెన్సీ ప్రోద్భలమిస్తుందని సంస్థసభ్యులు ప్రకటించారు.

## ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధం

విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త : ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్టు ధర్మాసనం 10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌పై ఇచ్చిన తీర్పును ప్రధాన రాజకీయ కీయ పార్టీలు స్వాగతించడం చూస్తుంటే ఆ పార్టీలన్నీ అగ్రకులాల పక్షపాతమని స్పష్టమవుతోందని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆరోపించారు. ఆదివారం గాంధీనగర్‌లోని అలంకార్ ఇన్ హోటల్లో బిసి నాయకులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందుత్వం గురించి మాట్లాడే బిజెపి నేతలకు బిసి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి



లేదని, ప్రధాని మోదీ బిసి అయినా న్యాయం జరగడం లేదన్నారు. 10 శాతం పేరుతో మెల్లగా రిజర్వేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేయబోతున్నారన్నారని, 85శాతం బిసి వర్గాలకు అన్యాయము జరుగుతుందన్నారు. అనంతరం మాజీ న్యాయమూరి సంజీవయ్య మాట్లాడుతూ అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ భారత రాజ్యాంగ విరుద్ధమని, ప్రధాని దీనిపై ఒక కమీషన్ వేసి నివేదిక చూసి తర్వాత అమలుజరపాలన్నారు. 2024లో బిసిలకు రాజ్యాధికారం లభించే దిశలో ప్రతి ఒక్కరు సంఘటింతం కావాలన్నారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక రిజర్వేషన్ ఎత్తివేయాలని, ఇవ్వాలంటే క్రిమిలేయర్ ద్వారా అమలు జరపలన్నారు. సిఎం బిసిలను మోసం చేశారని ఈ నెల 7న బిసి సభ ఎందుకు ఏర్పాటు చేశారని, బిసిల లెక్కలు తీయమంటే ఎందుకు తీయడంలేదు. దీనికి పార్లమెంట్ సమావేశాల్లో పార్లమెంట్ ముట్టడి చేస్తామన్నారు. రాజకీయ పార్టీలన్నీ బలహీన వర్గాల పక్షమో కాదో తెలుపకపోతే మా ఓటుతో మీకు ఓటమి ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోదాడ రాజయ్య, రిటైర్డ్ ఐపిఎస్ హరికుమార్, బిసి సంక్షేమ సంగం యూత్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్, జనరల్ సెక్రటరీ అన్నవరపు నాగమల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, గౌరవ అద్యక్షులు డాక్టర్ శేషయ్య, వైస్ ప్రెసిడెంట్ కనకారావు, ఎన్‌టిఆర్ జిల్లా జనరల్ సెక్రటరీ మేక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నాగమానసాదేవికి వెండి విగ్రహం బహూకరణ



విజయవాడ(గవర్నర్‌పేట), డిసెంబరు 4, ప్రభాతవార్త లెనిన్ సెంటర్ లోని శ్రీ షిర్డి నాగసాయిబాబా-శ్రీ నాగమానసాదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారి భక్తులైన కనకమేడల భరత్‌భూషణ్-శివపార్వతి దంపతులు ఆలయానికి నాగ మానసాదేవి వెండి విగ్రహాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మందిర వ్యవస్థాపక అధ్యక్షులు సుధాస్వామి మాట్లాడుతూ సమస్త దోషాలు తొలిగిపోయేందుకు వేద పండితుల అధ్వర్యంలో వారం రోజులుగా హోమాలను నిర్వహించామన్నారు. ఆలయం తరపున అభిషేకాలు, పూజలు నిర్వహించిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మార్గశిర ప్రారంభం రోజు నుండి శ్రీ నాగమానసాదేవి మందిరంలో నిర్వహిస్తున్న హోమాలు ఆదివారం ముగిసాయి. చివరి రోజు లక్ష్మీ గణపతి పూజ జరిగింది. ఈ నెల 22వ తేదీ వరకు ప్రతి గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురోహితుడు అమ్మనమంచి సూర్యపవన్‌కుమార్ శర్మ హోమ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కనకమేడల రాజశేఖర్, అఖిల, జీవకుమారి తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది గాయకుడు ఘంటసాల శతజయంతి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : స్థానిక అన్నదాన సమాజం ఆడిటోరియం, అమరావతిరోడ్డు వేదికగా గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘం, గుంటూరు అధ్యక్షులు మద్దు వెంకటస్వామి బృందం, గుంటూరు నగర సంగీత సంస్థలు సంయుక్తంగా ఆదివారం సాయంత్రం అన్నదాన సమాజ ప్రాంగణంలో శతాబ్ది గాయకుడు ఘంటసాల శతజయంతి వేడుకలు




వైభవంగా నిర్వహించారు. ఎం.ఎస్.బాబు బృందం నరసరావుపేట నిర్వహణలో బేబీ కె.భవాని స్వాగత నృత్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గాయనీ గాయకులు సిహెచ్ స్టాలిన్, కె.బాబురావు, తాళ్ళూరి సుధీర్, ఐ.సుబ్రహ్మణ్యం, హేమంత్, బి.భారతీ కుమారి సుఖీ, ఎస్‌కె. బంగారుపాప, మధురమైన ఘంటసాల గీతాలను మధురంగా గానం చేశారు. కీబోర్డు పై ఎం.ఎస్.బాబు, పెరుమాళు, తబల పోలేశ్వరరావు, పి.ధానీ, రిథమ్స్ రత్నం చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభా కార్యక్రమంలో సభాధ్యక్షుడు, ముఖ్యఅతిధులు విశ్రాంత జిల్లా రెవెన్యూ అధికారి, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ చంద్రశేఖరరావు, గుంటూరు కష్టమ్స్ అసిస్టెంట్ కమీషనర్ రవికుమార్, మేకల రవీంద్రబాబు తదితర ప్రముఖులు పాల్గొని సన్మాన గ్రహీతలైన ఏపిఎస్‌టిసి బాబురావు, విశ్రాంత టుబాకో బోర్డు ఉద్యోగి డిజి బాలసా్వమిలను అభినందించి సత్కరించారు. సంస్థవారు అతిధులను, కళాకారులను ఘనంగా సత్కరించారు. ఆర్కెస్ట్రా ఈవెంట్ మేనేజర్, స్వామి వందన సమర్పణ చేశారు.

## ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక అధ్యక్షునికి ఘన సత్కారం



గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఘంటసాల పాటలను ఒక ఉద్యమంగా ప్రజల్లోకి తీసుకెళుతూ శతాబ్ది గాయకుడు ఘంటసాల పేరుతో ఊరూరా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కోట వెంకటేశ్వరరెడ్డి సేవలు అనన్యమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఘంటసాల శతజయంతి వేడుకల్లో పాల్గొన్న గాయనీ గాయకులు, అవగాహన సంస్థ సభ్యులు కొనియాడారు. అవగాహన సంస్థ కారా ్యలయంలో శతజయంతి సందర్భంగా ప్రముఖ గాయకుడు, విశ్రాంత అధ్యాపకుడు కోట వెంకటేశ్వరరెడ్డి ని పలువురు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా వందలాది చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాజీవన రంగాల్లో విద్య, అక్షరాస్యత, ఆరోగ్యం, పర్యావరణ తదితర విషయాల్లో విస్తృతంగా ఇప్పటికే పనిచేస్తున్న కోట ఎందరికో స్ఫూర్తినిస్తున్నారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశవిదేశాల్లో ఘంటసాల పాటలను యువతరానికి అందిస్తూ ఘంటసాల అభిమానుల్లో ఉత్సాహం నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో గాయకులు డిటి సాయిబాబు, కృష్ణారావు, నరసింహారావు, పింగళి భాగ్యలక్ష్మి, తదితరులు వారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

# యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

### - రాష్ట్ర ఛైర్మన్ మేకల శ్రీనివాస చక్రవర్తి

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** యానాదులకు రాజకీయ ప్రాతినిథ్యం కల్పించే విధంగా అన్ని రాజకీయ పార్టీలో ఆలోచన చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఛైర్మన్ మేకల శ్రీనివాస చక్రవర్తి డిమాండ్ చేశారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం యానాదులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షలు పైగా యానాదులు ఉన్నారన్నారు. రాజకీయ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీని ఇవ్వాలన్నారు.గిరిజనుల్లో బోయలను చేర్చాలనే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లో యానాదులకు ప్రత్యేక ఆదార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం యానాదుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఛైర్మన్‌గా మేకల శ్రీనివాస చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షుడిగా కెసి పెంచలయ్య, ప్రధానకార్యదర్శిగా యందేటి వెంకటసుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాకాని వెంకటేశ్వర్లు,రాష్ట్ర కోశాధికారిగా ఆవుల మడుగు కళావతి, గౌరవ సలహాదారుగా మాకాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేవూరు సుబ్బారావు, శ్రీమంతుల రామయ్య, మానికల వెంకటలక్ష్మి, తలపల సాంబయ్య, కొమరగిరి సూరిబాబు, మేలికా అంజమ్మ, మలికి చెంచయ్య, రాపూరు కృష్ణయ్య, ఆవుల మడుగు చెంగల్రాయులు,బిందుశ్రీ, యల్లంపల్లి శ్రీనివాసులు, పోట్లూరి హనుమంతరావు, తిరువెళ్ళ శ్రీను, సంయుక్త కార్యదర్శులుగా కమల, కళ్యాణి, సురేంద్ర, కుప్పం,ఉష, శివయ్య, అంకమరావు, మురళి,రమ్య, ఏడుకొండలు, కలుగోలమ్మ, భాస్కరారవు,శంకర్,బాబూరావు, ఇంకా పలు విభాగాలకు సభ్యులను నియమించారు.

# పిహెచ్‌సీ సేవలను విస్తృతపరచాలి

### - జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను విస్తృతపరచాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు సూచించారు. మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి పిహెచ్‌సీ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పిహెచ్‌సీ ద్వారా సేవలు సక్రమంగా అందిస్తున్నారా?లేదా? అనే విషయాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు.



మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సాధారణ ప్రసవాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఇప్పటికే 17సాధారణ ప్రసవాలు జరిగినట్లు సిబ్బంది వివరించారు. పుట్టి శిశువులు ఆరోగ్యవంతంగానే ఉంటున్నారని, మెరుగైన వైద్య సేవలను అందిస్తుండడం వల్లే రోగులు ఇక్కడకు వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సిబ్బంది చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు దేవి, రాజ్యలక్ష్మి, వైద్యాధికారి శివగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర బైక్‌ర్యాలీ

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో సోమవారం హనుమద్వ్రత ఉత్సవాలను నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఆదివారం పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి వెనుకవైపున ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో శ్రీ వీరాంజనేయస్వామివారి ప్రతిమకు



గ్రామోత్సవం నిర్వహించారు శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణంలో పలు ప్రధాన రహదారుల్లో సాగింది. కాషాయ జెండాలనుచేతబూని భక్తులు జై శ్రీరామ్...జైజై వీరాంజనేయ అనే నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి లక్ష్మణరామాచార్యులు, అల్లం సాంబయ్య, దేవరాజన్, పరాశరం రంగవల్లి, కలపాల శ్రీనివాసరావు తదితరులు నాయకత్వం వహించారు.

# కన్నుల పండువగా శ్రీకంఠమహేశ్వరస్వామి శిలా విగ్రహ స్థిర ప్రతిష్టా మహోత్సవాలు

**కొల్లిపర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మున్నంగిలో గౌడసంఘం ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీకంఠమహేశ్వరస్వామి శిలా విగ్రహ స్థిర ప్రతిష్టా మహోత్సవాన్ని ఆదివారం కన్నుల పండువగా జరిగింది.తొలుత విగ్రహల ప్రతిష్టను పురస్కరించుకుని శ్రీకంఠ మహేశ్వరస్వామి సురమాంబ,కౌండిన్య మహర్షి,వనం ఏల్లమ్మ తల్లి,వనం మైసమ్మ దేవతల విగ్రహాలకు దంపతుల చేత మహాశాంతి హోమం,నవగ్రహపూజ,అష్టదిక్పాలక,పంచలోక



పాలక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ విగ్రహాల ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని చూడటానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.శిఖర ప్రతిష్టను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్‌షెల్టర్ ఏర్పాటుకు దాతలు ముందుకు రావటం అభినందనీయం

### తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్ధం బస్‌షెల్టర్ ఏర్పాటుకు దాతలు ముందుకు రావటం అభినందనీయమని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పిడపర్తి వారిపాలెం కరకట్ట సమీపంలో జొన్నల శివారెడ్డి,జొన్నల శివశంకరారెడ్డి ఆద్వర్యంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న నూతన బస్‌షెల్టర్ నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు ముందకు వచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు సద్మావతి,తహశీల్దార్ నాంచారయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,నాయకులు కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,ఆరిమండ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు

**దుర్గి, నవంబర్ 4, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని పలువురు సినీ ప్రముఖులు ఆదివారం దర్శించుకున్నారు. ప్రముఖ దర్శక నిర్మతలు నక్కిన త్రినాధరావు, కీర్తి సురేష్, దాసరి కిరణ్‌కుమార్, పులుసు సత్యారెడ్డి, వెంకటేశ్వర్లు, రవింద్రరెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ప్రముఖులను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు అమ్మవారి ప్రతిమలను, తీర్ధ ప్రసాదాలను అందించారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు

**రేపల్లె, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్(ఎంసిఏ) సేవలు ఎనలేనివని ప్రవాసాంధ్రుడు పరిమి బాలాజీ అన్నారు. ఎంసీఎ ఆధ్వర్యంలో గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో జరుగుతున్న ఉచిత బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా తరగతులు, కట్టుశిక్షణా తరగతులను ఆదివారా ఆయన సందర్శించి మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎటువంటి రుసుము లేకుండా బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా తరగతులు నిర్వహించడం, అదేవిధంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.ఎంసీఎ నిర్వహిస్తున్న సమాజ సేవా కార్యక్రమాలకు భవిష్యత్‌లో మరింత ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పరిమి బాలాజీని ఎంసిఏ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు, సభ్యులు వాసుదేవరావు, ప్రసాద్, రాజేశ్వరరావు, బుచ్చిబాబు, కోచ్ రవి, టైలరింగ్ శిక్షకురాలు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా ఉత్సవాలు ప్రారంభం

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమద్వ్రత వేడుకలకు ఆదివారం రాత్రి అంకురార్పణ చేశారు. తొలుత శాస్త్రోక్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి ఉత్సవ మూర్తులను వేంచేపుచేశారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనము తదితర పూజా కార్యక్రమాలతో ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా పేర్లు నమోదు చేసుకొన్న ఉభయదాతలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్ దంపతులు ఉత్సవాల్లో పాల్గొని పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# నూతన పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలోని గంగిరెడ్డిపాలెంలో సంగం డెయిరీ నూతన పాల శీతలీకరణ కేంద్రాన్ని డెయిరీ పాలక వర్గ సభ్యులు ఆదివారం ప్రారంభించారు. 20వేల లీటర్ల సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కేంద్రానికి రాజుపాలెం, బెల్లంకొండ, పిడుగురాళ్ళ, క్రోసూరు, మాచవరం మండలాల్లోని సుమారు 110 పాల సేకరణ కేంద్రాల్లో సేకరించిన పాలను ఈ కేంద్రంలో శీతలీకరిస్తారన్నారు. డెయిరీ ప్రధాన ప్లాంటుకు దూరంగా వున్న జిల్లా పశ్చిమ ప్రాంతమైన పల్నాడు పరిధిలోని పాలకేంద్రాలకు పాలుపోసే పాడిరైతులకు ఈ శీతలీకరణ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. రోజువారి ఈ ప్రాంతంలోని పాల సేకరణ కేంద్రాల ద్వారా ప్రస్తుతం సగటున 12నుండి 14వేల లీటర్ల పాలసేకరణ జరుగుతుందన్నారు. పాల నాణ్యత మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా ఈ శీతలీకరణ కేంద్రం ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పులుకూరి శ్రీనివాసరావు, వలేటి ధర్మారావు, కంచర్ల శివరామయ్య, పోపూరి శేషగిరికుమారి, పలువురు అధికారులు, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలి

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మాదిగ ఉద్యోగులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి సహకరించుకోవాలని జిల్లా అధ్యక్షుడు వంగూరి అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కుమ్మరగుంట కృపారావుమాదిగ అధ్యక్షత వహించారు. జనవరి 8వ తేదీన అనంతపురంలో జరిగే మాదిగ ఉద్యోగుల సంక్షేమ సమితి జాతీయ సమావేశానికి జిల్లాలోని మాదిగ ఉద్యోగులంతా హాజరుకావాలని కోరారు. పొన్నూరు నియోజకవర్గంలో సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గౌరవ సలహాదారులు పులి ప్రభుదాసు, కె.విజయప్రసాద్ మాదిగ, టి.వరప్రసాద్ మాదిగ, ఎ.రత్నరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సిఎం కొణిజేటి ఆశయసాధనకు కృషి చేయాలి

### - ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు బాపనపల్లి

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు అన్నారు. స్థానికంగా ఆదివారం జరిగిన కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కొణిజేటి రోశయ్య విశేషంగా కృషి చేశారన్నారు. పొన్నూరులో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన అపరకర్మశాలకు కొణిజేటి రోశయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆర్యవైశ్యులకు విశేషమైన కీర్తి ప్రతిష్టలు తెచ్చే విధంగా వ్యవహరించిన ఏకైక నాయకుడు కొణిజేటి రోశయ్య మాత్రమేనన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఏ పదవి అలంకరించినా ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా వ్యవహరించిన ఘనత రోశయ్యకే దక్కుతుందన్నారు. అత్యధిక పర్యాయాలు రాష్ట్రంలో శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే సాధ్యమైందన్నారు. వర్ధంతి సందర్భంగా పేదలకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవ్వారు వెంకటేశ్వరరావు, రావిపూడి సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



# బాలినేనిని కలిసిన మందపాటి

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** పేద ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని, రానున్న రోజుల్లో అత్యధిక సీట్లు గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు మందపాటి శేషగిరిరావు అన్నారు. ఒంగోలు పరిశీలకుడిగా నియామకం అయ్యాక మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిశారు. నియోజకవర్గ పరిస్థితులపై శ్రీనివాసరెడ్డితో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అందరం కలిసి పనిచేద్దామని మందపాటి బాలినేనికి వివరించారు. నియోజకవర్గంలోని సమస్యలను, పార్టీ కేడర్ తదితర విషయాలపై వారిరువురు చర్చించినట్లు తెలిసింది.



# న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత పిల్లల వైద్య శిబిరం

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** మండలంలోని పెదరావూరు గ్రామంలో న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం నందు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ కె.రాజశేఖర్ మాట్లాడుతూ న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ నేతృత్వంలో గ్రామంలో పిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరం నందు డాక్టర్ కె.రాధికా రాజశేఖర్, డాక్టర్ కెటిఎస్ శ్రీనివాస్, డాక్టర్ అశోక్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకి రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు రావూరి ఏసుదాసు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# పతకాలు సాధించిన జ్ఞానదివ్య తెనాలి ప్రాంతానికే గర్వకరాణం

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** కామన్ వెల్త్ ఫవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన నాగం జ్ఞానదివ్య తెనాలి ప్రాంతానికే గర్వకారణమని ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావు పేర్కొన్నారు. ఇటీవల న్యూజిలాండ్ రాజధాని ఆక్లండ్‌లో జరిగిన కామన్ వెల్త్ ఫవర్ లిఫ్టింగ్ పోటీలలో మూడు బంగారు పతకాలతో సహా మొత్తం నాలుగు పతకాలు సాధించిన తెనాలి మండలం, కఠెవరం గ్రామానికి చెందిన ఫవర్ లిఫ్టర్ నాగం జ్ఞానదివ్య అభినందన సత్కార కార్యక్రమం శ్రీకృష్ణదేవ రాయ ఎడ్యుకేషన్ ఫ్రోగ్రెసివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన జ్ఞానదివ్య పట్టుదలతో, సాధనతో ఫవర్ లిఫ్టింగ్ క్రీడారంగం నందు రాణిస్తూ అనేక విజయాలతో పతకాలు కైవశం చేసుకోవడం అభినందనీయమన్నారు. మహిళలు జ్ఞానదివ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జ్ఞానదివ్య ఉన్నత చదువు తమ విద్యా సంస్థల్లో ఎక్కడ చదువుకున్నా ఉచితంగా ఆమెకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించి దేశానికే గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారిణి నాగం జ్ఞానదివ్య మాట్లాడుతూ తమ విజయాన్ని తమ విజయంగా భావిస్తూ సత్కారం చేస్తున్న కేపా అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు జ్ఞానదివ్యను ఘనంగా సత్కరించారు. ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత చందు రామారావు రూ.5వేలు నగదును, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషన్ ఫ్రోగెసివ్ అసోసియేషన్ సభ్యులు రూ.5వేలు నగదు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషన్ ఫ్రోగ్రెసివ్ అసోసియేషన్ సభ్యులు తాడికొండ చిన్నబ్బాయి, బొల్లిముంత అమరేశ్వరరావు, బొల్లిముంత కృష్ణార్జునరావు, బర్మా రామకోటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ కోశాధికారి అడపా సంపత్‌రాయుడు, విష్ణుమొలకల శివన్నారాయణ, తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో కనపర్తి డేవిడ్‌కు సత్కారం

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** తెనాలిలో జరుగుతున్న శకపురుషుడు ఎన్టీఆర్ జయంతి మహోత్సవాల్లో ఆదివారం ప్రముఖ రచయిత, కళాకారుడు, కనపర్తి డేవిడ్‌ను శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.మధుసూధన్‌కుమార్, సిహెచ్ వెంకట్రావులు ఎన్టీఆర్ రాజనీతిపై ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, కె.శ్రీనివాస్, జగన్, ఎం.రాఘవరావు, డి.భాస్కర్, ఎం.వెంకటేశ్వరరావు, కె.రత్నాకర్, మధుకర్, బెన్‌హర్, ప్రకాష్, గాయని కుమారి తదితరులు పాల్గొన్నారు.



# ఆలపాటి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** పట్టణంలోని 30వ వార్డులో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు, దోపిడీపై ఆయన విరుచుకుపడ్డారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు సామాన్య మానవుడిని బాధించే అంశాలని, పేదలకు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో 30వ వార్డు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, తెనాలి నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దివంగత మాజీ సిఎం రోశయ్యకు ఘన నివాళి

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, దివంగత నేత కొణిజేటి రోశయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్ ఆద్వరయంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో రోశయ్య చిత్రపటానికి ఆదివారం ఘన నివళి అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల జాతికి, కీర్తి ప్రతిష్టలు అందించిన రోశయ్య భీష్మాచార్య బిరుదాంకితుడని, రాజకీయ రంగంలో నీతి నియమాలు పాటిస్తూ, అజాత శత్రువుగా ఉత్తమమైన రాజకీయాలు ఈ రాష్ట్రానికి అందించిన రోశయ్య మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువరానిదన్నారు. మున్సిపల్ కార్యాలయానికి కొణిజేటి రోశయ్య పేరు నామకరణం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు, తెనాలి మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కొల్లా గురునాథగుప్తా, చుండూరు సాయి, వెచ్చా నాగరాజారావు, తూనుగుంట్ల సుబ్బారావు, ఏ.పూర్ణచంద్రరావు, కె.సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# రైడ్స్ ఆధ్వర్యంలో 6న అంబేద్కర్ వర్ధంతి

**తెనాలి, డిసెంబర్ 4, ప్రభాత వార్త :** మండల పరిధిలోని మల్లెపాడు గ్రామంలో రూరల్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంస్థ డైరెక్టర్ తురిమెళ్ళ మోహన్‌రావు వినూత్న రీతిలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివారం తెలిపారు. మున్సిపల్ రిటైర్డ్ టీచర్ టి.అనసూయమ్మ వృద్దులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాదులు, అంబేద్కర్ వాదులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో సి.హెచ్.ఇజ్రాయిల్, గుమ్మడి ప్రకాశరావు, న్యాయవాదులు కంచర్ల కోటేశ్వరరావు, గుంటి సురేష్‌బాబు తదితరులుపాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు



**నాదెండ్ల, డిసెంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్ధానంలో మాజీమంత్రి, టిడిపి రాష్ర ఉపాధ్యక్షుడు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని వేణుగోపాల సా ్వమి వారి దేవస్ధానం నందు గత 51రోజులుగా సప్తపది గీతా పారాయణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆఖరిరోజైన ఆదివారం ముగింపుసందర్భంగా ప్రత్యేకపూజలు, భారీ అన్నదానాన్ని ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జోన్2 తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఇంచార్జి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హజరయ్యారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని స్వామి వారిని ప్రత్తిపాటి వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటి వారు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## మాజీమంత్రి ప్రత్తిపాటికి ధన్యవాదాలు తెలియచేసిన బీసి సాధికారిక సమితి రాష్ట్ర నాయకులు

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులుగా నియమితులైన దామర్ల మనోహర్, యస్వి సాయిబాబాలు ఆదివారం మాజీమంత్రి,





రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సంస్ధాగత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర బీసి సాధికారక సమితి రాష్ట్ర సభ ్యలుగా దామర్ల మనోహర్(పద్మశాలి) యస్వి(దూదేకుల) సాయిబాబు గార్లు నియమితులయ్యారు. ఆదివారం ప్రత్తిపాటి నివాసంలో మాజీమంత్రి ప్రత్తిపాటిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటివారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఇచ్చిన భాద్యతను అంకిత భావంతో నిర్వర్తిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని వారికి అభినందనలు తెలియచేశారు.

# జయహో బిసి మహసభను విజయవంతం చేయండి

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసిపి నాయకుడు విడదల గోపి**

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఈ నెల 7వ తారీఖున విజయవాడలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న జయహో బీసి మహసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నరసరావుపేట సెంటర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో ఈ మేరకు జయహో బీసి మహసభ పోస్టర్‌ను వైసిపి నాయకుడు విడదల గోపి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహఖాన్, జిల్లా కార్యదర్శి రాచమంటి చింతారావు, తదితర బీసి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసిలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని



బ్యాక్‌బోన్ అని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఎవ్వరూకూడా బీసిలకు ఎంఎల్‌ఎ టికెట్ ఇవ్వలేదని, కానీ జగనన్న రజనమ్మకు టికెట్ ఇచ్చి మంత్రిగా కూడా సముచిత స్ధానం కల్పించారన్నారు. 56 బీసి కార్పోరేషన్‌లు ఎర్పాటు చేసి ఛైర్మన్, డైరక్టర్ పదవులు ఇచ్చారన్నారు. బిసీలకు వెన్నుము విరగగొట్టిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. గత మూడున్నర సంవత్సరాలుగా బీసిలకు ఏమేమి చేశామన్నది ముఖ్యమంత్రి వివరిస్తారని, రాబోయే కాలంలో ఏం చేయబోతున్నారు అనేది కూడా తెలియ చేస్తారని అన్నారు. సోదరులందరం కలిసి రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని, శాసనసభ్యురాలిగా విడదల రజిని గారిని గెలిపించుకోవాలన్నారు. ఈ నెల 7వ తేది విజ యవాడ ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు జరగనున్న మహసభలో సర్పంచ్ నుంచి ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు, బీసి డైరక్టర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి నరసింహరాజ్, పట్టణ బీసి సెల్ అధ్యక్షుడు గుంజి వీరాంజనేయులు మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, నాయకులు కొండవీటి ఆంజనేయులు, వంకధారి శ్రీనుబాబు, జి హనుమంతరావు, నకిరికంటి శ్రీకాంత్, కందుల శ్రీకాంత్, చల్లా శ్రీను, తన్నీరు వెంకటేశ్వరరావు, రాచపూడి వెంకట్, షేక్ సుభాని, షేక్ బాజీ, మలెల్ల వెంకటేశ్వర్లు, ఇక్కుర్తి పవన్ తదితర నాయకులు పాలొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## సిఆర్ క్లబ్ ఆధ్వర్యంలో ఘంటసాల చిత్రపటానికి ఘన నివాళి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్4, ప్రభాతవార్త:** అమర గాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్ధానిక సిఆర్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి సభ్యులు నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, రిటైర్డ్ సిఐ గోరంట్ల నారాయణ, మస్తానయ్య, అబ్బాస్, సిపిఐ



సుబ్బారావు, సత్యానందం, అప్పారావు, యస్ సుబ్బయ్య, కోమ్మనబోయిన రాంబాబు తదితరులు పాల్గొని ఘంటసాల చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం కోణిజేటి రోశయ్యకు నివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, ఎన్‌టీఆర్, గుంటూరుజిల్లాల



రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**ఆవోపా ఆధ్వర్యంలో**

ఆవోపా ఆధ్వర్యంలో స్ధానిక బాపూజి వృద్దాశ్రమంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కోణిజేటి రోశయ్యకు ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం స్ధానిక చీరాల రోడ్‌లో ఉన్న బాపూజి వృద్దాశ్రమంలో ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్టి శ్రీరాములు గారి ఆదేశాల మేరకు ముందుగా కోణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# 90శాతం ఆధార్ అనుసంధానం పూర్తిచేయాలి

**యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ఓటు హక్కు కలిగి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి వద్ద నుండి ఫారం 6, మరియు ప్రతి ఓటరు నుండి ఫారం 6బిలు తీసుకొని వాటికి అధార్ అనుసంధాన ప్రక్రియ 90శాతం పూర్తిచేయాలని 96-చిలకలూరిపేట ఎలెక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వసంతబాబు బూత్ లెవల్ అధికారులను అదేశించారు. అదివారం యడ్లపాడు గ్రామంలోని లూథరన్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్‌లు నెంబర్లు 87,88,89,90,91,92,93,94మరియు 95లను తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సదరు బూత్ లెవల్ అధికారులతో చర్చించి పలు సూచనలు సలహాలను అందజేసారు. అయనతోపాటు ఎఇఅర్ఒ, తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, స్ధానిక విఅర్‌వోలు, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం తెలుగుజాతికి గర్వకారణం

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** తెలుగుజాతికి, భాషకు, సినీ పరిశ్రమకు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంలు వన్నెతెచ్చారని టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం కళావేదిక ఆధ్వర్యంలో స్ధానిక టౌన్‌హాల్లో ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసరావుపేట ప్రాంతంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషమన్నారు. ముఖ్యంగా దేశంలోనే ప్రముఖ



శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దీవెనలతో చల్లటి దీవెనలు అందుకునే పల్నాడు ప్రాంతంలో గాయకులకు గౌరవం దక్కిందన్నారు. వేల సంఖ్యలో పాటలు పాడినవారు ప్రతి పాటకు ప్రాణం పెట్టేవారన్నారు. ముఖ్యంగా కళ్యాణ వేంకటేశ్వరస్వామి గురించి వారు పాడిన పాటలు ఎంతో అద్భుతమని ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కార్యక్రమంలో పొన్నపాటి ఈశ్వరరెడ్డి, డాక్టర్ కట్టా చారులత, డాక్టర్ కట్టా రమేష్, బి.ఆర్.సుశీల్‌కుమార్, ప్రముఖ సంగీత దర్శకులు కోటి, దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం రోశయ్య సేవలు మరువలేనివి

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన శైలి రాజకీయాలలో వశిష్టమైనదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం రోశయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని స్ధానిక మున్సిపల్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డు స్థాయిలో ఆర్థికశాఖామంత్రిగా బడ్జెట్‌ను రోశయ్య ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఎప్పుడు ఓవర్‌డ్రాఫ్ట్‌కి వెళ్ళలేదన్నారు. ఎందరో ముఖ్యమంత్రుల వద్ద అత్యంత



విశ్వాసపాత్రునిగా రోశయ్య కొనసాగారని ఈ సందర్భంగా తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రంలో రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి రమేష్, విఎస్‌పి సాంబశివరావు, ప్రవల్లిక సత్యం, బత్తుల మురళి, కె.పి.రంగారావు, నిడమానూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనను ఓడించి తీరుతాం

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** వైకాపా పాలనను ఓడించి తీరుతామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం నరసరావుపేటలోని 9, 10 వార్డులో ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు పాల్గొని ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలియజేశారు. రాష్ట్రంలో ఏ వర్గం వారికి ప్రశాంతత లేదన్నారు. ప్రభుత్వ విధానాలు ఎవరికీ మేలు చేయడం లేదన్నారు. ఇదేమి కర్మ




రాష్ట్రానికి పేరుతో ప్రజల వద్దకు వెళ్తుంటే వారి నుండి మంచి ఆదరణ వస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తున్నారని తెలిపారు. వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందారని అర్ధమవుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ హయాంలో అందించిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. టిడిపి హయాంలో అందిన పథకాలను ప్రభుత్వం నిలిపివేసిందని తమకు ఫిర్యాదులు వచ్చినట్లు డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, కొల్లి బ్రహ్మయ్య, గణేష్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం దాదాసాహెబ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. వివరాలను కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్ధులకు నిర్వహిస్తున్న పోటీలు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయని తెలిపారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు తెలిపారు. మొదటి మ్యాచ్‌లో చైతన్య జూనియర్ కళాశాల జట్టు, వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు పోటీ పడ్డాయన్నారు. ఈ పోటీలో వాగ్ధేవి జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించిందని తెలిపారు. రెండవ మ్యాచ్‌లో కె.ఆర్.కళాశాల జట్టు తన ప్రత్యర్ధి ఎస్ఎస్ఎన్ కళాశాల జట్టుపై విజయం సాధించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి హాజరయ్యారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలలో నాగసరపు రామారావు వర్ధంతి

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆదివారం కళాశాల పూర్వ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సుబ్బరాయగుప్తా పాల్గొని మాట్లాడారు. నాగసరపు రామారావు పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎందరికో విద్యాదానం



చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమాజ సేవలోనూ ఆయన తనవంతు పాత్ర పోషించారని తెలియజేశారు. ఎందరో పేదలకు అవసరమైన సమయంలో ఆర్ధికంగా చేయూతను అందించారని పేర్కొన్నారు. నేటి యువతకు ఆయన మార్గదర్శిగా నిలిచారని తెలియజేశారు. రాజకీయాలలోనూ ఆయన చురుగ్గా పాల్గొనేవారని తెలియజేశారు. అటువంటి వ్యక్తులు చూపిన మార్గంలో ముందుకు వెళ్తామన్నారు. కళాశాల అభివృద్ధిలోనూ నాగసరపు రామారావు చేసిన కృషి ఎప్పటికీ మరువలేమని నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ సిఎం కోణిజేటి రోశయ్య వర్ధంతి

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమం త్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని వైకాపా కారా ్యలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన



నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి ఎటువంటి వివాదాస్పదం కాని వ్యక్తిగా రోశయ్యకు మంచి పేరు ఉందని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, పట్టణ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆశ్రమ గదులకు భూమి పూజ

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** కొండమెట్ల బజారు వద్ద గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం వద్ద ఆశ్రమ ప్రధాన గదులకు భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆలయ ప్రధాన సేవకులు మాల్యాద్రి ఆధ్వర్యంలో వాస్తు హోమము నిర్వహించారు. ముఖ్య అతిథులుగా



కమీషనర్ బి. శ్రీనివాసులు, డిప్యూటి తహశీల్ధార్ పి. తులసీరామ్‌లు హాజరయ్యారు. కొండూరి శేషగిరిరావు, జయవరపు రమేష్, చిట్టెంశెట్టి సరస్వతి, నరసింహరావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు జయప్రదం చేయండి

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** ఈ నెల 8న జంగారెడ్డిగూడెం కొత్త బస్టాండ్ వద్ద జరగనున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం 29వ మహసభలు జయప్రదం చేయాలని ఈ సంఘ నాయకులు పిలుపుని



చ్చారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో ఈ మేరకు గోడపత్రుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహి ంచారు. కార్యక్రమంలో సీఐటియు నాయకులు గుంటూరు విజయ్‌కుమార్, కె. హనుమంతరెడ్డి, శివరామకృష్ణ, రాజా, బొంకూరి వెంకటేశ్వర్లు, రంజాన్‌బి, తిరుమల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు పంపిణీ

**వినుకొండ, డిసెంబర్4, ప్రభాతవార్త:** నియోజకవర్గ బ్రాహ్మణ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణులకు ప్రతి నెల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఆ సంఘ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక గుంటి ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో బియ్యం, కందిపప్పు వితరణ చేశారు. దాతలు భాగవతం



జనార్ధానాచార్యులు, నారాయణం ఆనందాచార్యులు, వెలమకన్ని వెంకయ్యశర్మ, అప్పరాజు శాండిల్యలను బ్రహ్మణ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మంత్రిరాజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాసరావు, భాగవతుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు రూ.1.5లక్షల చెక్కు అందజేత

**దాచేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** క్షయ వ్యాధి నిర్మూలనకు నిక్షయ మిత్ర కార్యాక్రమంలో భాగంగా శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర శివశంకర్ లోతోటి గారికి ప్రగతి సేవా సొసైటి అధ్యక్షులు చెట్టిపోగు రాజ్‌కమల్, కల్పనా లక్ష ఐదు వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ



సందర్భంగా రాజ్‌కమల్ మాట్లాడుతూ దాచేపల్లి మండలంలోని క్షయ వ్యాది గ్రస్తులను దత్తత తీసుకొని వారిక మందులు, ప్రత్యేక ఆహారం, వ్యాధినిర్మూలన, పౌష్టికాహరం కొరకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ వై. మహాలక్ష్మి, ఈఓపిఆర్‌డీ, ఎంపిపి, జెడ్పీటిసీ దివ్యాంగులు తదితరులు పాల్గోన్నారు.


## రైతు అమరుల జ్యోతి యాత్రను జయప్రదం చేయండి

**దాచేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఏఐకేఎస్ 35వ జాతీయ మహాసభలు జరిగే సందర్భంగా జరుగుతున్న రైతు అమరుల జ్యోతియాత్రలో భాగంగా ఈనెల 6వ తేది మంగళవారం నారాయణపురంలోని బంగ్లా సెంటర్ నుండి జరిగే రైతు అమరుల జ్యోతియాత్రలో రైతులు, ప్రజానికం, రైతు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని ఆదివారం దాచేపల్లి మండల రైతు సంఘం నాయకులు తెలిపారు.

## ఆగిపోయిన పెన్షన్లను సోమ,మంగళ వారాలలో పంపిణీచేస్తాం

**: మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు**

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** వృద్దులకు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫించన్లు ఇప్పటికి 4 రోజులు గడిచినా ఆందరికీ పంపిణీ కాలేదన్న విషయం విదితమై. ఈ విషయమైమున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు పత్రికా విలేకరులకు వివరణ ఇచ్చారు. చిలకలూరిపేట పట్టణంలోనే కాకుండా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో అనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు బ్యాంకు ఖాతా కలిగిఉన్న ఇతర మునిసిపాలిటీలలో మరియు



మండలాలలో ఫించన్లు పంపిణీ కాలేదని అన్నారు. సాంకేతిక లోపం కారణంగా ఈ అలస్యం జరిగినట్లు డిఆర్‌డిఎ అదికారులు తెలిపారన్నారు. సమస్యను పరిష్కరించి సోమ, మంగళ వారాలలో బ్యాంక్‌లో సంబందిత మొత్తం జమ అయిన వెంటనే డ్రా చేసి ఫించన్లు పంపిణీ చేస్తామని కమీషనర్ తెలిపారు.

## గొట్టిపాటి అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** పసుమర్రు గ్రామానికి చెందిన గొట్టిపాటి అంజయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం గొట్టిపాటి అంజయ్య పెదకర్మ సందర్భ ంగా మాజీమంత్రి, జోన్2, ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఇంచార్జి రాష్ట్ర టిడిపి ఉపాధ్య



క్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి ఇంటికి వెళ్లి గొట్టిపాటి అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సాను భూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.లక్షా 116లు విరాళం

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న అన్నదానానికి దాతలు వేదాంతం సీతారామ అవధాని - శ్రీలక్ష్మి, ఎం.ప్రవీణ్‌కుమార్ - సౌభాగ్యవతి దంపతులు రూ.లక్షా 116లను విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి వారం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని, పొంగళ్ళు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

# రవాణా శాఖ ఉద్యోగుల సంఘ నూతన అధ్యక్ష,కార్యదర్శిగా రఘుబాబు,ఉమామహేశ్వరి

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రవాణా శాఖ నాన్ టెక్నికల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘ ఎన్నికల్లో ఐ.రఘుబాబు, వి.ఉమామహేశ్వరి ప్యానల్ సభ్యులు విజయం సాధించారని ఎన్నికల అధ్యాక్షకారి ఏపీ ఎన్జీవోస్ పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ తెలిపారు. స్థానిక బందరు రోడ్ లోని రవాణా శాఖ ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం రవాణా శాఖ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికలలో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ఏ.విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం చేయించారు. సహాయ ఎన్నికల అధికారిగా ఏపీ ఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్,ఎన్నికల పరిశీలకులుగా ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర సంఘ కార్యదర్శి ఏ.రంజిత్‌కుమార్ నాయుడు వ్యవహరించారు. ఎన్నికల అధికారి ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ రవాణా శాఖ నాన్ టెక్నికల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘానికి ఎన్నికలను నిర్వహించడం 13 పోస్టులకు గాను 13 ధరఖాస్తులు మాత్రమే రావడం జరిగిందని, ఏ పోస్టుకు పోటీ రాకపోవడంతో అన్ని సింగిల్ నామినేషన్లుగా ధృవీకరిస్తూ ఐ.రఘుబాబు,వి.ఉమామహేశ్వరి ప్యానెల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. కోశాధికారిగా ఎం.ఆనంద్‌కుమార్, సహాధ్యక్షులుగా డి.శ్రీనివాస్,కార్య నిర్వహణ కార్యదర్శిగా కె.జయప్రకాష్ ఉపాధ్యక్షులుగా యూ. బీనాకుమారి, పి.అనూరాధ, వి.రాకేష్ మధుకర్‌బాబు, ఎంఆర్ఎం రాజు,సంయుక్త కార్యదర్శిలుగా సయ్యద్ కరీముల్లా,బి.అనూరాధ, ఏ.బాలరాజు, ఇ.రమాదేవి ఎన్నికయ్యారన్నారు. నూతన అధ్యక్షులు రఘుబాబు మాట్లాడుతూ ఉద్యోగులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటతికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని,క్లిష్టమైన సమస్యలను ఏపీ జెఏసీ దృష్టికి తీసుకెళ్ళి తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ రవాణా శాఖ ఉద్యోగుల రాష్ట్ర సంఘ చరిత్రలో ఒక మహిళను రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా నియమించడం చాలా ఆనందంగా ఉందని, ఇందుకు కృషి చేసిన వారందరికీ,సహకరించిన ఉద్యోగులకు రుణపడి ఉంటానన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షులు జె.రాజారావు, ఎం.చిట్టిబాబు, డి.మణికుమార్,నాలుగు జోనల్ అధ్యక్ష కార్య దర్శులు కృష్ణమోహన్, కిరణ్, యం. రాజుబాబు, కెవివి నాగమురళి,ఎం.శ్రీనివాసరావు, రాజీవ్, పి.లక్ష్మకర్‌రెడ్డి, కె.ఇనయతుల్లా, ఎల్వి ఆర్ కిషోర్, సిహెచ్ ఫ్రైడిరాజు, రాష్ట్ర సంఘ నాయకులు, జోనల్ నాయకులు,ఉద్యోగులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.


రవాణా శాఖ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

# తెలుగువారి ఆరాధ్య గాయకుడు ఘంటసాల

## సినీ నటుడు, రచయిత ఎల్.బి.శ్రీరామ్

**అమలాపురం,డిశంబర్ 04, ప్రభాతవార్త:** తెలుగువారి మధుర గాయకులు,మహనీయులు ఘంటసాల వెంకటేశ్వరరావు నేటితరం వర్ధమాన గాయకులకు ఆదర్శనీయుడని ప్రముఖ సినీ నటులు,రచయిత ఎల్.బి.శ్రీరామ్ అన్నారు. ఘంటసాల శత జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఘంటసాల విగ్రహాన్ని ఎల్.డి.శ్రీరామ్ ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆ మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా బావిస్తున్నానన్నారు. తెలుగువారి ఇంట గాన గంధర్వుని పాట విననిరోజు ఉండదన్నారు. జానపద, చారిత్రాత్మక, పౌరాణిక, సాంఘిక చిత్రాలలో ఎన్నో గేయాల్ని ఆలపించిన ఘంటసాల వెంకటేశ్వరరావు మధుర గాయకుడిగా ఖ్యాతినార్జించారన్నారు. అంతకు ముందు ఘంటసాల విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి,ప్రముఖ వ్యాపారవేత్త నందెపు వెంకట్రావు,విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు, బి.వి.సి.విద్యా సంస్థల అధినేత బోణం కనకయ్య,పళ్ళ త్రినాధ్,పెనుమాల చిట్టిబాబు,పోలిశెట్టి అనంతలక్ష్మి,విగ్రహశిల్పి వడయార్, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.


అమలాపురంలో ఘంటసాల విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎల్.బి.శ్రీరామ్,ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావులు

# చంద్రబాబు బిసిలను మోసం చేశాడు

## ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం** తెలుగుదేశం హయాంలో చంద్రబాబు బీసీలను మోసం చేశాడని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు బీసీల తోకలు కత్తిరిస్తానంటూ అపహాస్యం చేసి, ఇప్పుడు బీసీల ఓట్ల కోసం రోడ్ల మీద తిరుగుతున్నాడని అన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీని నమ్మే పరిస్థితి లేదని, చంద్రబాబు కోసం బలహీనవర్గాల వారు మరోసారి బలిపశువులు కాలేరని అన్నారు. చంద్రబాబు 40 ఏళ్ళ రాజకీయ చరిత్రలో కేవలం ఇద్దరు బీసీలనే రాజ్యసభకు పంపారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ళలో ఐదుగురు బీసీలను రాజ్యసభ సభ్యులుగా చేశారని వివరించారు. పలు అంశాలపై విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా ఆదివారం స్పందించారు. రాష్ట్ర ప్రజలకు ఎవరిని నమ్మాలో, ఎందుకు నమ్మాలో, ఏ పార్టీకి ఓటు వేయాలో బాగా తెలుసన్నారు. టీడీపీ అనుకూల మీడియాలో రాతలు బాగానే వుంటాయన్నారు.

# ఉపాధికోసం వెళ్లి ఉసురు తీసుకుంది

## పని ఒత్తిళ్లు తట్టుకోలేక మస్కట్‌లో ఆత్మహత్య

## సహకరించని ఏజంట్లు, ఏమీ చేయలేని కుటుంబసభ్యులు

**రాజోలు, డిశంబర్ 04, ప్రభాతవార్త:** ఉపాధికోసం గల్ఫ్ దేశం వెళ్ళిన ఓ నిరుపేద మహిళ అక్కడ పని వత్తిళ్ళు తట్టుకోలేక,ఇంటికి వచ్చే అవకాశంలేక ఆత్మహత్య చేసుకుంది.దీనికి సంబందించిన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోటి గ్రామానికి చెందిన కోజా వెంకటలక్ష్మి( 35) ఆరు నెలల క్రితం జీవనోపాధి కోసం మస్కట్ దేశం వెళ్లిందని తెలిపారు.అక్కడ ఒక షేక్ ఇంట్లో పనికి కుదిరిన ఆమె షేక్ ఇంట్లో జనాభా ఎక్కువ కావడంతో పని చేయలేక పోతున్నానని, ఆరోగ్యం సహకరించడంలేదని, తనను ఇంటికి ( ఇండియా)తీసుకెళ్లిపోవాలని భర్త నాగరాజుకు అక్కడ పరిస్థితిని వీడియోలో చూపిస్తూ కాల్ చేసిందన్నారు.తన భార్యను గల్ఫ్ దేశం పంపించిన ఏజంట్లు జిలానీ, రవిలను కలిసిన నాగరాజు తన భార్యను స్వదేశం తీసుకురావాలని ప్రాధేయపడ్డాడన్నారు. ఆమెను ఇక్కడకు తీసుకు రావాలంటే ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందన్నారని తెలిపారు. నిరుపేదలమైన మేము అంత ఇవ్వలేమని,కొద్దిగా సర్దుతామని విన్నవించిన ఏజంట్లు పట్టించుకోలేదన్నారు.దీంతో దిక్కుతోచని వెంకటలక్ష్మి (మృతురాలు) ఉరి వేసుకుని మొబైల్ లైవ్‌లో కుటుంబ సభ్యులకు చూపిస్తూ గత నెల 28న ఆత్మహత్య చేసుకుందన్నారు. తన మృతికి ఏజంట్లు జిలానీ, రవిలే కారణమని వీడియోకాల్ ద్వారా తెలిపిందన్నారు. వెంకటలక్ష్మి మృత దేహాన్ని స్వగ్రామం శివకోటి తీసుకు రావడంతో విషాధఛాయలు అలుముకున్నాయి. రాజోలు పోలీసులు కేసు నమోదు ధర్యాప్తు చేపట్టారు.


ఆత్మహత్య చేసుకున్న వెంకటలక్ష్మి ( ఫైల్‌ఫోటో)

# పోరుగుసేవ ఉద్యోగుల తొలగింపు మెమోను ప్రభుత్వం ఉపసంహరించాలి

## జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ వైవిరావు

**సచివాలయం. డిసెంబర్ 4. ప్రభాతవార్త:** డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లో పది సంవత్సరాల లోపు పనిచేసే పోరుగుసేవ ఉద్యోగులను విధుల నుండి తొలగించాలని ఇచ్చిన మెమోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ వైవీరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్, సెక్రటరీ జనరల్ భానోజీరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లో ఏదైనా ప్రత్యేక కారణాలు ఉంటే, అందులో పనిచేసే పోరుగు సేవ ఉద్యోగులను మరొక శాఖలో సర్దుబాటు చేయాలే కాని ఇలా తొలగించాలని మెమో ఇవ్వడం భావ్యం కాదన్నారు. ఔట్సోరింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వస్తున్న ప్రచారంతో రాష్ట్రంలో పని చేస్తున్న లక్షలాది మంది పోరుగుసేవ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. దీంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుపై ప్రభుత్వ ఉన్నతాధికారులను ఏపీ జేఏసీ అమరావతి పక్షాన పోరుగుసేవల ఉద్యోగుల తొలగింపుపై ఇచ్చిన ప్రభుత్వ మెమో గురించి కోరాగా, ఆ మెమో కేవలం డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లో పది సంవత్సరాల లోపు పనిచేసే పోరుగుసేవ ఉద్యోగులకు మాత్రమే కొన్ని ప్రత్యేక పరిస్దితుల్లో ఇచ్చినట్లు తెలిపారన్నారు. మిగిలిన ఏ శాఖలో పనిచేసే పోరుగుసేవ ఉద్యోగులకు, ప్రసుత్తం డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ మరుయు అకౌంట్స్ డిపార్టుమె ంట్‌లోని పోరుగుసేవ ఉద్యోగులకు ఇచ్చిన ఆ మెమోకు ఎలాంటి సంబంధం లేదని, ప్రభుత్వానికి పోరుగుసేవ ఉద్యోగులను ఎవరినీ తొలగించే ఆలోచన లేదని తెలిపినట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు.

కనుక ప్రభుత్వంలో అనేక శాఖలలో పనిచేసే పోరుగుసేవ ఉద్యోగులు ఎవరూ ఈ మెమో గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ జేఏసీ అమరావతి

చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ వైవీరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్, సెక్రటరీ జనరల్ భానోజీరావులు ప్రకటనలో తెలిపారు.

## లింగారాయుడుగూడెంలో హై టెన్షన్

# 15 గంటల పాటు అంబులెన్స్‌లోనే యువకుడి మృతదేహం

## - న్యాయం కోసం గ్రామస్తుల నిరసన

**తాడేపల్లిగూడెం,డిసెంబర్04,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం లింగారాయుడుగూడెం గ్రామంలో ఆదివారం రోజంతా హై టెన్షన్ నెలకొంది. ఒకవైపు అంబులెన్స్‌లో మృతదేహం..మరోవైపు పోలీసులు మోహరింపు....ఇంకోవైపు రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు....మరోవైపు పెద్దలు రాజీ చర్చలు....ఇలా రోజంతా హై టెన్షన్ కొనసాగింది. మృత దేహాన్ని సుమారు 15 గంటల సేపు అంబులెన్స్ లోనే ఉంచేసారు. గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి న్యాయం కోసం డిమాండ్ చేశారు. మృతుడు...నిందితులు... ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు రంగంలోకి దిగారు. గంటల తరబడి చర్చలు జరిపారు. చివరకు రూ.5 లక్షలు పరిహారం ఇచ్చి మృత దేహాన్ని అంబులెన్స్ లో నుంచి కిందకు దించారు. అక్కడా గ్రామంలోని యువకులు, మహిళలు అంగీకరించకుండా అడ్డం తిరిగారు. దీంతో మరి కొంతసేపు ఉత్కంఠ ఏర్పడింది. చివరకు మృత దేహాన్ని దించి అంత్యక్రియలు నిర్వహించడంతో పరిస్థితి సర్దుమణిగింది. గత మూడు రోజులుగా లింగారాయుడుగూడెం గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఈ పరిస్థితికి గల కారణాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వీరమళ్ళ ఆదికృష్ణ (21) అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన వైకాపా ఎమ్పీటీసీ వీరమళ్ళ వెంకయ్య, అతని మరో ముగ్గురు సోదరులు కలిసి విచక్షణా రహితంగా కొట్టినట్లు అభియోగం. ఈ దెబ్బలకు ఆ యువకుడి శరీరం లోని కిడ్నీలు, లివర్ వంటి కీలక అవయవాలు దెబ్బ తిన్నాయంటే వారెంత దారుణంగా కొట్టారో అర్థమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన జరిగి సుమారు నెల రోజులవుతోంది. అప్పట్నుంచి ఆ యువకుడు మృత్యువుతో పోరాడి నాలుగు రోజులు క్రితం అంటే డిసెంబర్ 1వ తేదీ గురువారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మరణించాడు. అక్కడ పోస్టుమార్టం నిర్వహించి శనివారం రాత్రి ఆదికృష్ణ మృత దేహాన్ని అంబులెన్స్‌లో లింగరాయుడు గూడెం గ్రామానికి తీసుకువచ్చారు. అయితే మృత దేహాన్ని అంబులెన్స్ నుంచి దించకుండా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తీవ్రంగా కొట్టి యువకుడి మృతికి కారకులైన వైకాపా ఎమ్పీటీసీ సహా సలుగురిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. యువకుడు మృతి చెందిన నాటి నుంచి గ్రామస్తులు గ్రామం సెంటర్‌లో టెంట్ వేసి నడిరోడ్డుపై బైఠాయించి నిరసన కొనసాగించారు. శనివారం రాత్రి మృతదేహం వచ్చినప్పటి నుంచి పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. కనీసం మృత దేహాన్ని అంబులెన్స్ నుంచి కిందకు కూడా దించడానికి అంగీకరించకుండా అడ్డుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. గ్రామంలో కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారీగా పోలీసులు మోహరించారు. మృతదేహం రావడం, దిగకుండా అడ్డుకోవడంతో పరిస్థితి మరింత జటిలమయింది. మృతుడు, అతని మృతికి కారణమైనట్లు అభియోగం ఎదుర్కొంటున్న వారు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు కొందరు తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చారు. గ్రామంలో పెద్దలతో చర్చలు జరిపారు. గంటల తరబడి చర్చల అనంతరం రూ.5 లక్షలు ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ యువకుడి మృత దేహాన్ని అంబులెన్స్‌లో నుంచి కిందకు దింపడానికి గ్రామానికి చెందిన మహిళలు, యువకులు అంగీకరించకపోవడంతో వారిని ఒప్పించడానికి చాలా సమయం పట్టింది. చివరకు రూ.5 లక్షలు అనేది కేవలం బాధితుడి కుటుంబానికి తక్షణ సాయంగా ఇస్తున్నది మాత్రమేనని, కేసు మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీంతో ఎట్టకేలకు మృత దేహాన్ని అంబులెన్స్ లో నుంచి దింపి అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు సర్దుమణిగాయి. అయితే యువకుడు చనిపోయేంతగా కొట్టడానికి గల కారణం ఏమిటనే దానిపై మాత్రం విభిన్న కథనాలు వినిపిస్తున్నాయి. యువకుడి మృతికి కారణమైన నిందితులు పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం. గ్రామస్తులు ఆగ్రహంగా ఉండడంతో రక్షణ గా భావించి వారు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కారణం ఏదైనా ఒక నిండుప్రాణం బలైపోగా తెరవెనుక రాజకీయ శక్తులు, తెరముందు సామాజికవర్గం రంగంలోకి దిగడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


అంబులెన్స్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

# నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులకు రూ.405 కోట్లతో టెండర్లు

## జిఎం పరిశీలనకు ముందే దక్షిణమధ్య రైల్వే నిర్ణయం

## రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేస్తేనే పనులు చకచకా

**రాజంపేట అర్బన్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దక్షిణమధ్య రైల్వే (ఎస్‌సిఆర్) చేపడుతున్న నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ నిర్మాణంపై కేంద్ర రైల్వేబోర్డు దృష్టిసారించింది. కరోనా తర్వాత ఈ నూతన రైలుమార్గం పనులకు కేటాయింపులు ముమ్మరం చేసింది. దక్షిణ మధ్య రైల్వే నిధులు మంజూరు చేయడమే కాకుండా తాజాగా టెండర్లు పిలిచి ఈ రైలు మార్గంలో ప్రధాన బ్యాలెన్స్ పనులకు 405 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ గత నెల 29, 30న రాష్ట్ర పర్యటనకు రాకమునుపే టెండర్లు పిలిచింది. ఈ రైలు మార్గంపై ఎస్‌సిఆర్ రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోయినా పనులు చేపట్టేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పనులు త్వరగా పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, సకాలంలో నిధులు విడుదల చేయాలని డిఆర్ఎం ఎం.రామక్రిష్ణ శనివారం ఈ రైలు మార్గాన్ని పరిశీలించిన సందర్భంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా మొదటి దశలో చేపట్టిన పిడుగురాళ్ల - శావల్యాపురం మధ్య పనులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూమిని మాత్రమే కేటాయించిందని, 50 శాతం నిధుల్లో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విస్పష్టంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ రైలు మార్గంపై వ్యవహరిస్తోన్న వైఖరి స్పష్టమవుతోంది. నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గం పనులను నాలుగు దశలుగా ఎస్‌సిఆర్ నిర్ణయించింది. మొత్త ం 308 కిలోమీటర్లు ఈ రైలుమార్గం నిర్మాణ వ్యయం 2298 కోట్ల రూపాయలు కాగా ఇప్పటివరకు సుమారు 50 శాతం నిధులు కూడ వ్యయం చేయలేదు. 2011-12లో ఈ రైలు మార్గానికి కేంద్ర రైల్వేబోర్డు ఆమోదం తెలిపింది. అయితే పనులు ప్రారంభానికి ఐదేళ్లు పట్టింది. 2016 డిసెంబరు 30న రైలు మార్గానికి శంఖుస్థాపన చేశారు. 2017లో పనులు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో పిడుగురాళ్ల - శావల్యాపురం వరకు 45.50 కిలోమీటర్లు చేపట్టారు. 2020 మార్చిలో ట్రయల్‌రన్ చేశారు. ప్రస్తుతం గూడ్సు రైళ్ల రాకపోకలు మాత్రమే ఎస్‌సిఆర్ అనుమతించింది. రెండోదశ గుండ్లకమ్మ - దర్శి - వెంకటగిరి, ఆల్వూరిపాడు మధ్య 41.95 కిలోమీటర్లు, 3వ దశ ఆల్వూరిపాడు - వెంకటాపురం మధ్య 95.55 కిలోమీటర్లు, 4వదశ కనిగిరి - ఒబులాయపల్లె - వెంకటాపురం మధ్య 126.16 కిలోమీటర్లు రైలుమార్గం నిర్మించాల్సి ఉంది. ఈ రైలుమార్గంలో ప్రధానమైంది పెన్నానదిపై ఆత్మకూరు వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తారు. 37 కొత్త రైల్వేస్టేషన్లు నిర్మిస్తారు. 84 పెద్ద వంతెనలు, 28ఆర్‌ఒబిలు, 144 ఆర్‌యుబిలు నిర్మించాల్సి ఉంది. తాజాగా ఎస్‌సిఆర్ పిలిచిన టెండర్లను పరిశీలిస్తే రెండోదశ రైలు మార్గంలో పనులన్నట్లు తెలుస్తోంది. గుండ్లకమ్మ - కనిగిరి స్టేషన్ల మధ్య 104.46 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అలాగే గుండ్లకమ్మ - దర్శి స్టేషన్ల మధ్య 140.78 కోట్లతో పనులకు టెండర్లు పిలిచారు. అదేవిధంగా దర్శి - కనిగిరి స్టేషన్ల మధ్య మరో 160.65 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. ట్రాక్ మధ్య కంకర తరలింపు ఇతర పనులకు మరో 25.66 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ పనులన్ని 18 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. అంటే 2024 చివరి నాటికి గాను ఈ పనులు పూర్తయ్యే అవకాశం లేదు. ఇలాగైతే నడికుడి - శ్రీ కాళహస్తి రైలుమార గ ్గం పనులు మరో ఐదేళ్లకు కాని పూర్తయ్యే అవకాశం లేదు. ఎంతో ప్రధానమైన ఈ రైలుమార్గం పూర్తయితే రాష్ట్రంలో పలు ప్రధాన రైలు మార్గాలను కూడా కలుపుకొంటూ పోతుంది. పిడుగురాళ్ల వద్ద గుంటూరు - సికింద్రాబాద్, శావల్యాపురం వద్ద గుంటూరు - గుంతకల్, రాపూరు వద్ద ఓబులవారిపల్లె - కృష్ణపట్నం, వెంకటాపురం వద్ద గూడూరు - వెంకటగిరి మార్గాలను కలుపుతుంది. తద్వారా చెన్నై - బెంగుళూరు - తిరుపతి మార్గాలకు రైలు కనెక్టివిటి పెరగడమే కాకుండా ఈ మూడు నగరాలకు నడికుడి - శ్రీ కాళహస్తి రైలుమార్గం పూర్తయితే దూరం కూడా ఎంతో తగ్గుతుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 50 శాతం వాటా త్వరగా విడుదల చేయాల్సినవసరం ఎంతైనా ఉంది. అప్పుడే కేంద్రంపై ఈ రైలుమార్గం పనులకు రానున్న 2022-23 బడ్జెట్‌లో నిధులు భారీగా కేటాయించేలా ఒత్తిడి చేసేందుకు అవకాశం ఉంటుంది. త్వరగా పనులు జరిగేందుకు వీలుంటుంది. లేదంటే ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం భారీగా పెరిగి రాష్ట్ర ఖజానాపై కూడ భారం పెరిగే ప్రమాదముంది.

# రాష్ట్ర కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు నిర్వాహణలో భాగంగా ఆదివారం విజయవాడ, సూర్యారావుపేటలోని సహకార భవన్‌లో నామినేషన్ స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించగా ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యవర్గము ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జెవి సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన టివి ఫణి పేర్రాజు, జనరల్ సెక్రటరీగా కె.బావన ఋషి, కోశాధికారిగా వైవి కోటేశ్వరరావులు మరియు ఇంకా 19 స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ క్రమంలో టివి ఫణి పేర్రాజు మాట్లాడుతు జిల్లాల విభజన తరువాత రాష్ట్ర కమిటీ బైలా నిబంధనలకు అనుగుణంగా సాంప్రదాయ పద్దతిలో ఎన్నికల నిర్వాహణ జరగిందని మా మీద నమ్మకం ఉంచి 5వ సారి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా మమ్మల్ని ఎన్నుకొన్నందుకు సంఘ ఉద్యోగ నాయకులకు, ఉద్యోగులకు రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుండి పెండింగ్ ఉన్న పిఆర్సీ బకాయిలు, జిపిఎఫ్, సరెండర్ లీవులు తదితర ఆర్థిక అంశాలపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తితో ఉందని ఈ విషయమై ఏపిజెఏసి అమరావతిలో భాగస్వామి పక్షంగా ప్రభుత్వంతో పోరాడతామన్నారు. జనరల్ సెక్రటరీ కె.భావన ఋషి మాట్లాడుతూ 53 సంవత్సరాలుగా నిర్దిష్ట నియమాలతో మా అసోసియేషన్ పనిచేస్తోందన్నారు. ఈ ఎన్నికలకు పి.శ్యామ్‌సుందర్ అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఎపి లేబర్ డిపార్ ్టమెంట్ రాష్ట్ర అధ్యక్షులు బి.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సంఘ కార్యవర్గ సభ్యులకు భినందనలు తెలిపారు.



ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన టివి ఫణి పేర్రాజు, జనరల్ సెక్రటరీగా కె.బావన ఋషి, కోశాధికారిగా వైవి కోటేశ్వరరావులు

# నందిగామలో మధుర గాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

**నందిగామ(విజయివాడ),డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామలో మధుర గాయకుడు ఘంటశాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఆరంభమయ్యాయి.ఉదయం 8గంటలకు ఘంటశాల చిత్రపటాన్ని స్దానిక కళాకారుల సమావేశ ప్రాంగణం నుంచి గుర్రపు బండిపై ఊరేగిస్తూ స్దానిక గాంధీ సెంటరుకు మంగళవాయిద్యాలు,ఇతర మేళతాళాలుతో తీసుకుని వెళ్ళారు.అక్కడ నుంచి తిరిగి సమావేశ ప్రాంగణానికి చేరుకున్నారు.ప్రజానాట్యమండలి కళాకారులు రంగం రాజేష్ ఈ సందర్భంగా ఘంటశాల మాష్టర్ స్వయం విరచిత గేయం ఆలపించి నివాళులర్పించారు.గాయకులు షేక్ రంజాన్‌బీ,చిలువేరు శాంతయ్య, శ్రీదేవిప్రియలు స్వరాచ్చనతో ఘంటశాలను ఘనపరిచారు.ఈ ఉత్సవాల్లో భాగంగా డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్దాయిలో ఘంటశాల గీతాలాపన పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్దానిక శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు,శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్,ఏసీపీ నాగేశ్వరరెడ్డి. రేపాల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రేపాల మోహనరావు,కళాసేవకులు గరికపాటి భాస్కరం బళా ్ళరి రాఘవ కళాసమితి వ్యవస్దాపకులు బిఎస్‌జికె సాయిలు సందేశాలు ఇచ్చారు.

